# R - 16

## DISTRICT COMMON EXAMINATION BOARD

## సంగ్రహణాత్మక మదింపు - I - 2018 - 2019

## పరిసరాల విజ్ఞానం

(తెలుగు మీడియం)

తరగతి : 4) (గరిష్ట మార్కులు : 50) (సమయం : 2-30 గం॥

| విద్యా ప్రమాణాలు | I విషయావగాహన | II ప్రశ్నించడం పరికల్పనలు చేయడం | III ప్రయోగాలు క్షేత్ర పరిశీలనలు | IV సమాచార నైపుణ్యాలు & ప్రాజెక్టు పని | V బొమ్మలు గీయడం పటనైపుణ్యాలు | VI ప్రశంస విలువలు జీవవైవిధ్యం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-5 | 6 | 7 | 8 | 9 | 10 | |
| కేటాయించిన మార్కులు | 20 | 5 | 5 | 10 | 5 | 5 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు ........................................................ క్రమ సంఖ్య ....................

### I) విషయావగాహన. (20 మార్కులు)

1. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయుము? 5

   అ) జంతువులు మరియు పక్షుల వలన కలిగే ఉపయోగాలు వ్రాయుము?

   (లేదా)

   ఆ) మీ గ్రామము యొక్క సరిహద్దులను తెలుపుము?

2. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి?

   అ) మీ ఇంటిలో ఉపయోగించే గృహోపకరణాలను, వాటి ఉపయోగాలను తెలపండి. 3

[ Turn Over...

ఆ) నర్సరీల వలన ఉపయోగము ఏమిటి? 2

3. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి? 5 x 1 = 5

అ) తూర్పు మరియు దక్షిణ దిక్కుల మధ్య ఉన్న మూల పేరు ఏమిటి?

ఆ) నీకు ఇష్టమైన ఆట పేరు వ్రాయండి?

ఇ) ఏ ఏ జంతువులు మనకు ఆహారంగా ఉపయోగపడతాయి?

ఈ) పక్షులు గూళ్ళను ఎందుకు నిర్మించుకుంటాయి?

ఉ) ప్రపంచంలోకెల్లా అతిపెద్ద పువ్వు ఏది?

4. ఈ క్రింది వాటిని జతపరచండి. $5 \times 1/_2 = 2 1/_2$

| | | |
|---|---|---|
| 1. బ్యాట్ | ( ) | అ) బ్యాడ్మింటన్ |
| 2. బంతి | ( ) | ఆ) క్యారమ్ బోర్డు |
| 3. తాడు | ( ) | ఇ) ఫుట్‌బాల్ |
| 4. కాక్ | ( ) | ఈ) స్కిప్పింగ్ |
| 5. కాయిన్స్ | ( ) | ఉ) క్రికెట్ |

5. ఈ క్రింది ఖాళీలను పూరించండి. $5 \times 1/_2 = 2 1/_2$

అ) జంతువులు ............................... నందు నివసిస్తాయి.

ఆ) విత్తనాలు లోపలవుండే పండు పేరు ..............................

ఇ) మన రాష్ట్ర చెట్టు ..............................

ఈ) మన మండలము పేరు ..............................

ఉ) వ్యవసాయానికి ఉపయోగపడే జంతువు పేరు ..............................

II) ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం (5 మార్కులు)

6. ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి.

అ) ఒకరోజు రాము వాళ్ళ తోటలో తేనెపట్టును చూసి దాని గురించి మరింత సమాచారం తెలుసుకొనుటకు వాళ్ళ తండ్రిని ఏమి ప్రశ్నలు అడిగి వుంటాడు?

(లేదా)

[ Contd...3

ఆ) రాజు ఒక గులాబి మొక్కను నాటాడు. అది బాగా పెరగలేదు మరియు ఎండిపోయింది. కారణాలు ఏమై ఉంటాయో ఊహించి రాయండి?

III) ప్రయోగాలు మరియు క్షేత్ర పరిశీలనలు : (5 మార్కులు)

7) ఈ క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానము వ్రాయండి.

అ) మీ పాఠశాలలో ఆడుకునే నీకు తెలియని ఒక ఆటను పరిశీలించండి? ఆ ఆట యొక్క నియమాలను వరుస క్రమములో రాయండి?

(లేదా)

ఆ) మీ తరగతి గది యొక్క పటాన్ని గీయండి?

IV) సమాచార నైపుణ్యాలు మరియు ప్రాజెక్టు పనులు. (10 మార్కులు)

8. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము? 2 x 5 = 10

అ) నీ స్నేహితులలో ఐదుగురి ఇళ్ళను సందర్శించండి. వారి ఇళ్ళలో ఉపయోగించుకునే గృహోపకరణాలను పరిశీలించి, ఈ క్రింది పట్టికలో నమోదు చేయండి.

| క్ర.సంఖ్య | స్నేహితుని పేరు | ఇంటిలో ఉపయోగించే గృహోపకరణాలు |
|---|---|---|
| | | |

[ Turn Over...

ఆ) మీ పరిసరాలలో కనిపించే జంతువులు మరియు పక్షుల యొక్క నివాసాలు, వాటి నిర్మాణాలకు ఉపయోగించే వస్తువుల జాబితాను పట్టికలో వ్రాయండి.

| క్రసంఖ్య | పక్షి/జంతువు పేరు | నివాసం పేరు | నివాసం కట్టుకోవ్వటానికి వాడే వస్తువులు |
|---|---|---|---|
| | | | |

## V) బొమ్మలు గీయడం మరియు పట నైపుణ్యాలు : (5 మార్కులు)

9. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము?

అ) నీకు నచ్చిన ఒక పక్షి బొమ్మగీసి, రంగులు వేయండి? 3

ఆ) కబడ్డీ కోర్టు బొమ్మను గీయండి. 2

## VI) ప్రశంస విలువలు, జీవవైవిధ్యం : (5 మార్కులు)

10. ఈ క్రింది ప్రశ్నకు సమాధానము వ్రాయుము.

అ) హరిత ఒక పక్షిని తీసుకుని వచ్చి ఒక పంజరములో ఉంచింది. ఆమె దానికి ప్రతిరోజు పండ్లను ఆహారంగా పెడుతుంది. పక్షిని పంజరములో బంధించడం సమంజసమేనా? ఎందుకు? ఒకవేళ నీవు ఆమె స్థానములో ఉంటే ఏమి చేస్తావు?